# అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు జిల్లా కేంద్ర బిందువు కావాలి

## జిల్లా కలెక్టర్

విజయవాడతూర్పు, ఫిబ్రవరి 22(ప్రభాతవార్త) : భారతీయ విలువిద్య క్రీడకు ఉన్న పురాతనమైన చరిత్రను ప్రతి విలువిద్య క్రీడాకారుడు అవగాహన చేసుకోవడం ద్వారా క్రీడా పటిమ మరింత మెరుగుపరుచుకోవచ్చని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. ఆర్చరీ అసోసియేషన్



ఆఫ్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్, చెరుకూరి ఒల్గా ఆర్చరీ అకాడమీ, స్పోర్ట్స్ ఆథారటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, డిస్ట్రిక్ స్పోర్ట్ ఆథారటీ, యన్.టి.ఆర్ కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్ (ఉమ్మడి) సంయుక్తంగా 3వ యన్టిపిసి కేలో ఇండియా నేషనల్ ర్యాంకింగ్ ఫర్ ఉమెన్ (సీనియర్, జూనియర్, సబ్‌జూనియర్) ఆర్చరీ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం విజయవాడ సిద్ధార్థ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల ప్రాంగణంలో తొలి బాణం సంధించి ప్రారంభించారు. ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జెండాను టోర్నమెంట్ కాంపిటేషన్ డైరెక్టర్ అరుందతి సిలో, ఎ.పి.ఎ.ఎ. జెండాను ఒలింపియన్ తండ్రి బొమ్మదేవర శ్రావణ్ కుమార్ ఆవిష్కరించారు. అతి పురాతనమైన చరిత్ర కలిగిన అమరావతి నేటి విజయవాటికకు దేశంలోని వివిధ ప్రాంత్రాలను నుండి విచ్చేసి జాతీయ, అంతర్జాతీయ ఆర్చర్లకు స్వాగతం పలుకుతూ మీరంతా ఈ టోర్నమెంట్లో మంచి ఫలితాలు సాధించడం ద్వారా మీ ప్రాంతాలకు ఈ విజయాలు అందించాలని ఆర్చరీ అభివృద్ధి కోసం జిల్లాల అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు. క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం తలపెట్టిన ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేందుకు వందల సంఖ్యలో క్రీడాకారులు దరఖాస్తులు చేసుకుంటున్నారన్నారు. క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం తో పాటు శారీరకంగా కూడా శరీరానికి దృఢత్వం వస్తుందన్నారు. ప్రతి క్రీడాంశానికి ఒక ప్రత్యేకత ఉన్నట్లే విలు విద్య క్రీడకు కూడా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉందన్నారు. నగరం నుంచి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు వేదిక కావాలన్నారు. కార్యక్రమంలో ఎ.పి.ఎ.ఎ. చైర్మన్ శ్రీ చెరుకూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బి.వి.రమణ, కోశాధికారి చెరుకూరి కృష్ణకుమారి, కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్ కోశాధికారి గొట్టిపాటి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రారంభమైన మిడ్ లీగ్ బాడ్మింటన్ లీగ్ పోటీలు

విజయవాడ తూర్పు, ఫిబ్రవరి 22(ప్రభాతవార్త ) : విజయవాడ మిడ్‌టౌన్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంబిఎల్ మిడ్‌టౌన్ బ్యాడ్మింటన్ లీగ్ 2026 పోటీలు ఆదివారం విజయవాడలో ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా ముఖ్య అతిథిగా హాజరై ఈ పోటీలను



ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసంగిస్తూ క్రీడలు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడాస్ఫూర్తి, ఆరోగ్య చైతన్యం మరియు స్నేహబంధాలను పెంపొందించే లక్ష్యంతో ఈ లీగ్‌ను విజయవంతం నిర్వహించడం పట్ల కలెక్టర్ పలువురు క్రీడాకారులను అభినందించారు. రోటరీ క్లబ్ మిడ్ అధ్యక్షులు వి. చంద్రశేఖర్ గారి నాయకత్వంలో, చైర్మన్ టి. కిషన్ బాబు, కోచైర్మన్లు టి. ఉదయ్ యు. కె.మధుసూదన్ రావు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మకుటశ్రీ గోల్డ్ డైమెండ్, దివిస్వచ్ఛ సిల్వర్ జ్యూయలరీ సంస్థలు సహకరించాయి.

# శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు ఎంపీ కేశినేనికు ఆహ్వానం

గంపలగూడెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో వేంచేసివున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆహ్వానం అందింది. ఈనెల 28 నుండి మార్చి 5 వరకు శ్రీ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ని విజయవాడ



ఎంపీ కార్యాలయంలో కలిసిన దేవస్థానం కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనర్ నేల సంధ్య, ఆలయ అర్చకులు టీ గోపాలచార్యులు, నెమలి గ్రామ పెద్దలు బెల్లం మధుసూదన్ రావు, పామర్తి కొండలరావు, వనమా చిన్న అనంతరామయ్య నెమలి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని కోరారు.

# ఘనంగా ఫిలిం ఫేర్ కేరళ టూరిజం సౌత్ 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డుల వేడుక

విజయవాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : కొచ్చిలో కేరళ టూరిజంతో కలిసి 70వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ సౌత్‌ను ఘనంగా నిర్వహించినట్టు కేరళ టూరిజం కార్యదర్శి కె. బిజు, టైమ్స్ స్ట్రాటజిక్ సొల్యూషన్స్ డైరెక్టర్ రోహిత్, కమర్ ఫిలిం ఫ్యాక్టరీ కమర్.డి, ఫిలిం ఫేర్ ఎడిటర్ ఇన్ చీఫ్ జితేష్ పిళ్ళై తెలిపారు. మైల్‌స్టోన్ ఎడిషన్ 2024 సంవత్సరానికి మలయాళం, కన్నడ, తమిళం మరియు తెలుగు సినిమాల నుండి అత్యుత్తమ ప్రతిభను చాటిందన్నారు. తెలుగులో పుష్ప 2 ది రూల్ ఐదు అవార్డులతో అగ్ర విజేతగా నిలిచిందని, దేవర పార్ట్ 1, కల్కి 2898 ఏడీ, కమిటీ కుర్రోళ్లు మరియు గుంటూరు కారం రెండు అవార్డులను పొందాయన్నారు. అల్లు అర్జున్ ఉత్తమ నటుడిగా ప్రధాన పాత్ర (పురుషుడు) అవార్డును అందుకున్నారన్నారు. అమితాబ్ బచ్చన్ 2898 ఏడీ లో కల్కికి సహాయ పాత్రలో (పురుషుడు) ఉత్తమ నటుడిగా సత్కరించబడ్డారన్నారు. కాజల్ అగర్వాల్, మమ్ముట్టి, సహా పలువురు ఈ అవార్డులు అందుకున్నారన్నారు.

# వైభవంగా ముత్యాలమ్మ తల్లి గుడి ప్రతిష్ఠ మహోత్సవం

తిరువూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తిరువూరు మండలం జి కొత్తూరు గ్రామంలో ముత్యాలమ్మ తల్లి గుడి ప్రతిష్ఠ మహోత్సవ ప్రతిష్ఠ కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుకి ఘన స్వాగతం ఆలయ కమిటీ సభ్యులు మరియు



గ్రామ నాయకులు పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించిన ఈ కార్యక్రమంలో టేకులపల్లి సొసైటీ చైర్మన్ శీలం మల్లారెడ్డి గారు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ వేమిరెడ్డి వెంకట రామిరెడ్డి గారు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయవాడ వార్త



# ప్రకృతి సాగుతోనే ఆరోగ్య సిరులు

విజయవాడ, ఫిబ్రవరి 22,(ప్రభాతవార్త) : నేల ఆరోగ్యం, రైతు శ్రేయస్సు, సమాజ శ్రేయస్సుకు, భావితరాల బంగారు భవిష్యత్తుకు కీలక మార్గమైన ప్రకృతి సేద్యం, ఆర్గానిక్ ఉత్పత్తులపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించి సేంద్రియ సాగును ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లేందుకు ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం, రైతు సాధికార సంస్థ, సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ, శ్రేయాస్ ఫార్మ్స్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ఆదివారం జరిగిన రెండో రోజు ఎన్‌టీఆర్ వ్యవసాయ సేంద్రియ మేళా విజయవంతంగా సాగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని), రాష్ట్ర సేంద్రీయ ఉత్పత్తుల ధృవీకరణ సంస్థ చైర్మన్ శావల దేవదత్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, జెడ్‌పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ, ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్ జి.రఘురామరాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీపీఎం వై.శంకర్ నాయక్, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయ కుమారి, ఏపీ ఛాంబర్స్ ప్రెసిడెంట్ పి.భాస్కర్ రావు, ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్‌వీ స్వామి, రమణ (విజయవాడ హోటల్ ఓనర్స్ అసోసియేషన్), రచయిత కలిమిశ్రీ ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు, ఔత్సాహిక రైతులు తదితరులు పాల్గొన్నారు. ప్రకృతిసాగును ముందుకు తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ తమవంతు భాగస్వామ్యం అందిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. దేశీయ గో ఉత్పత్తుల కేంద్రం, రైతు సాధికార సంస్థ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు, బయో ఇన్‌పుట్స్, పీఆర్ఐటీహెచ్‌యూ (రీజెన్ అగ్రి కార్బన్ ప్రాజెక్టు), వన్ ఎర్త్ వన్ లైఫ్ టెర్రాస్ గార్డెన్, సాయిశ్రీనివాస్ గోశాల, స్వయం సహాయక సంఘాల ఆర్గానిక్ ఉత్పత్తులు, దేశవాళీ వంగడాలు, ఆరోగ్య వనం తదితర స్టాళ్లు ఏర్పాటు చేసి ఆర్గానిక్ సాగుతో పాటు ఉత్పత్తుల ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ప్రబాల్ తోమర్ (కిసాన్ లెడ్జర్), ఆశా కిరణ్ (అమరావతి ఆర్గానిక్), రఘురాం (భూమి ఆర్గానిక్) తదితర ప్రకృతి సేద్యం, ఉత్పత్తుల రంగ నిపుణులు మార్కెట్ లింకేజీలపై అవగాహన కల్పించారు. రైతులు తాము పండించిన ప్రకృతి సేద్య ఉత్పత్తులకు మంచి ధర లభించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వినియోగదారుడు కూడా తనకు నాణ్యమైన ప్రకృతి సేద్య ఉత్పత్తులే కొనుగోలు చేశాననే విశ్వాసం పెంపొందించేలా తీసుకొచ్చిన ట్రేసబులిటీపై కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. క్యూఆర్ కోడ్‌తో విత్తు నుంచి విక్రయం వరకు ప్రతి సమాచారాన్ని తెలుసుకునే విధానంపై మాట్లాడారు.

**ప్రతి మండలంలోనూ సేంద్రియ వ్యవసాయంపై సదస్సులు : ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)**

ఆర్గానిక్ రైతోత్సవం నేచురల్ ఫార్మింగ్ మేళాకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా ఆర్గానిక్ రైతోత్సవం ఓ వినూత్న విజ్ఞానదాయక కార్యక్రమమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా జిల్లాలో ప్రకృతి సేద్యంపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. త్వరలో ప్రతి మండలంలోనూ కేశినేని ఫౌండేషన్ ద్వారా సేంద్రియ వ్యవసాయంపై సదస్సులు నిర్వహిస్తామని ప్రకటించారు. ఒక్కో మండలంలో మూడు రోజుల పాటు జరిగే సదస్సులో నిపుణుల భాగస్వామ్యంతో ప్రకృతి సేద్యంలో అత్యుత్తమ విధానాల (బెస్ట్ ప్రాక్టీసెస్)పై అవగాహన కల్పిస్తామన్నారు. 225 రోజుల పాటు ఈ సదస్సుల నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ప్రకటించారు. సేంద్రియ ఉత్పత్తులపై మన స్వయం సహాయక సంఘాల మహిళలకు హైదరాబాద్‌లో శిక్షణ ఇప్పించామన్నారు. జిల్లాలో 100 శాతం ప్రకృతి వ్యవసాయం జరిగేలా చేసి, దేశానికే ఆదర్శవంతంగా నిలిచేలా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ సారథ్యంలో జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో మిద్దె పంటలను కూడా ప్రోత్సహిస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు.

రాష్ట్ర ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ శావల దేవదత్ మాట్లాడుతూ అన్నదాతలకు, వినియోగదారులకు మధ్య వంతెనగా ప్రభుత్వం సేవలందిస్తోందని.. ప్రకృతి సేద్యంపై అపోహలు తొలగించి రైతులకు మంచి ఆదాయాలు వచ్చేలా, వినియోగదారులకు నాణ్యమైన ప్రకృతి ఉత్పత్తులు లభించేలా సర్టిఫికేషన్ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పండించే పంట మీద నమ్మకం కల్పించేందుకు.. అంతర్జాతీయ మార్కెట్లో సైతం విక్రయాలు జరిపేలా ఈ సర్టిఫికేషన్ ఉపయోగపడుతుందన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ 2014లో జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ (జెడ్‌బీఎన్ఎఫ్)ను



ముఖ్యమంత్రి చంద్రబాబు మన ముందుకు తెచ్చారని, ఆయన దార్శనికతకు అనుగుణంగా సేంద్రియ సాగును సమష్టి కృషితో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రంలో 107 వ్యర్థాల శుద్ధి కేంద్రాలను పెడుతున్నామని, వీటిద్వారా రోజుకు 1,500 మెట్రిక్ టన్నుల సేంద్రియ ఎరువులను అందుబాటులోకి తెచ్చి, మార్క్‌ఫెడ్ ద్వారా రైతులకు అతి తక్కువ ధరకే అందిస్తామని వెల్లడించారు.

**స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యంగా..**

20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు ప్రకృతి సేద్యం కూడా కీలక అంశమని పేర్కొన్నారు. ఆరోగ్య ఆంధ్ర సాకారానికి ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు అవసరమని, ఇందుకు ప్రకృతి సేద్యం ముఖ్యమన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లలోనూ ప్రకృతి వ్యవసాయానికి కేటాయింపులు చేశామన్నారు. అరకు, పాడేరు, పార్వతీపురం వంటి ప్రాంతాల్లోనూ ప్రకృతి సేద్యానికి ప్రాధాన్యమిస్తున్నారని.. ఇదే తరహాల్లో రాష్ట్రం అంతటా ఈ సాగును అవలంబించేలా ప్రోత్సహిస్తున్నట్లు లంకా దినకర్ వివరించారు. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఆదర్శాలను సమష్టిగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందని పేర్కొన్నారు.

ఆర్గానిక్ మేళాలో శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు, జెడ్‌పీ మాజీ ఛైర్‌పర్సన్ గద్దె అనూరాధ ప్రకృతి వ్యవసాయంతో సమాజానికి కలిగే ప్రయోజనాలను వివరించారు. సాంకేతికత సహాయంతో ఈ ఉద్యమాన్ని మరింత విస్తృతం చేయాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో భాగంగా ప్రకృతిసేద్యాన్ని అనుసరిస్తూ పది మందికీ ఆదర్శవంతంగా నిలుస్తున్న రైతులు, అతిథులను సత్కరించారు.

# ప్రజలు హ్యాపీ సండేను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలి : శాసనసభ్యులు గద్దె రామ్మోహన్

విజయవాడ కార్పొరేషన్,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : ప్రజలు హ్యాపీ సండేను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని తూర్పు నియోజక వర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం నగరపాలక సంస్థ జోనల్ కమీషనర్ కె.షమ్మీ అధ్వర్యంలో రివర్ ఫ్రంట్,కృష్ణలంకలో నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు హ్యాపీ సండే కార్యక్రమాన్ని మళ్ళీ మొదలుపెట్టామని, గతంలో కూడా హ్యాపీ సండేతో ప్రజలకు ఆహ్లాదపర్చారని, ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హ్యాపీ సండే ఈ ఆదివారంతో మొదలవ్వడం తమకు ఎంతో సంతోషంగా ఉందని ప్రజలు కూడా దీనిని సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యంగా,ఆనందగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ కె.షమ్మీ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రతి సర్కిల్‌లో ఈ కార్యక్రమం



జరుగుతోందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకొని వారి సలహాలు,సూచనలు తెలిపి హ్యాపీ సండేని మరింత ఆనందభరితంగా మార్చేయడానికి తోడ్పడుతుందని అన్నారు. ప్రజలందరూ ప్రతి నెల రెండవ,నాల్గవ ఆదివారాలు జరిగే హ్యాపీ సండే కార్యక్రమంలో పాల్గొని వారి అభిప్రాయాలను తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.సామ్రాజ్యం,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలనాయక్,సర్కిల్-3 సిబ్బంది పాల్గొన్నారు.

# తెదేపా జిల్లా నూతన కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన

కంకిపాడు ఫిబ్రవరి22,ప్రభాతవార్త : కృష్ణాజిల్లా మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో తెలుగుదేశం పార్టీ నూతనకార్యాలయ భవన నిర్మాణానికి ఆదివారం ఉదయం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ భూమిపూజ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనుల, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు మచిలీపట్నం నియోజకవర్గ శాశనసభ్యులు కొల్లు రవీంద్ర ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజాకార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రధాన కార్యాలయాలు



మచిలీపట్నంలోనే ఉన్నాయని మచిలీపట్నం కేంద్రంగా జిల్లా పార్టీ కార్యాలయం రావడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. అభివృద్ధి,సంక్షేమం తెలుగుదేశం పార్టీలోనే కలుగుతాయని సూచించారు. స్వార్థపూరి తచర్యలు మాని పార్టీబలోపేతానికి ప్రతిఒక్కరూ నడుంబిగించాలని అందరూ కలసి ఉంటేనే విజయం వరిస్తుందని అలాగే అన్ని రకాల పనివారు కలసి పనిచేస్తేనే భవనం పూర్తవుతుందని కార్యకర్తలకు గుర్తుచేసారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ, ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ,జిల్లా తెదేపా పార్టీఅధ్యక్షులు వీరంకి గురుమూర్తి ,ఏ.పి.తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్,పార్టీ ప్రముఖులందరూ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.

# నందిగామ జోరు అందుకున్న నిషేదిత లాటరీ టికెట్ అమ్మకాలు

## చోద్యం చూస్తున్న పోలీసు యంత్రాంగం..

నందిగామ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: అమాయక కుటుంబాలను బలి కొంటున్న లాటరీ విక్రయాలు నిషేదిత లాటరీ టిక్కెట్లు అమ్మకాలు రోజు కి నందిగామ పరిసర ప్రాంతాల్లో లక్షల రూపాయలలో వ్యాపారం యదేచ్ఛగా జరుగుతున్నాయి. నిషేదిత లాటరీ టిక్కెట్లు అమ్మకాలు చేస్తున్నవారు పక్కాగా తెలిసిన వారిపట్ల చర్యలు తీసుకోవలసిన అధికారులు ముడుపుల కోసం అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో రెచ్చిపోతున్న నిషేదిత లాటరీ టికెట్ అక్రమ వ్యాపారులు ఏకంగా సిక్కిం డాటా లాటరీ టికెట్లను ఇదే తేదీన పాత బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో అమ్ముతున్నారని అనటానికి పై టిక్కెట్లే సాక్ష్యం. గతంలో ఇక్కడ పనిచేసిన సంబంధిత అధికారులు నిషేధిత లాటరీ టికెట్లపై కఠిన చర్యలు తీసుకొని వారందరిపై పెట్టి కేసులు మరియు ఆరు నెలల నుంచి ఈ సంవత్సరం పాటు శిక్షపడే విధంగా రిమాండ్‌కు తరలించేవారు. ఆ తరువాత కొంతకాలం నందిగామ పరిసర ప్రాంతాలలో నిషేదిత లాటరీ టికెట్లు మచ్చికైనా కనిపించలేదు. కానీ గత ఏడాది నుండి కంచికచర్ల నుంచి వచ్చి నందిగామను కేంద్రంగా చేసుకొని ఆ వ్యక్తి నందిగామలో కొంతమంది కంచికచర్లలో కూడా కొంతమంది ఏజెంట్లను పెట్టుకొని విచ్చలవిడిగా లాటరీ టిక్కెట్లు బహిరంగంగా అమ్మకాలు చేస్తున్న పట్టించుకున్న అధికారే లేదు. దీంతో రెచ్చిపోతున్న నిషేదిత అక్రమ లాటరీ టిక్కెట్ల విక్రయదారులు కుప్పలు తిప్పలుగా ఏజెంట్లు పెట్టుకుని లక్షలాది రూపాయలు పేద ప్రజల ఆశలను పెట్టుబడిగా పెట్టి అమ్ముతున్నారు. నందిగామ కోర్టు రోడ్‌లోని ఒక వ్యక్తి, అలాగే రైతు పేటలోని బంకు పరిసర ప్రాంతాల్లో నివసించే ఒక వ్యక్తి, కంచికచర్ల నుండి నందిగామకు నిత్యం తెల్లవారుజామునే టిక్కెట్లు నగదు కలెక్షన్ చేసుకోవడానికి వచ్చే మరొక వ్యక్తి, మయూరి థియేటర్ లేదా పాత బస్టాండ్ పరిసర ప్రాంతాలలోని ఒక వ్యక్తి ముఖ్య ఏజెంట్లుగా వ్యవహరిస్తూ ఈ లాటరీ టికెట్లను పేద ప్రజలకు రోజువారి కూలీల వెంట తిరుగుతూ ఆశ చూపిస్తూ ఈ అక్రమ నిషేదిత టికెట్లను అంటకడుతున్నారు. వీరి అమ్మకాలు ఎలా ఉన్నాయి అంటే ఏదో దేవుడు మొదట నీ దగ్గరికిపంపించాడు తీసుకుంటే తగులతుందేమో అనే సెంటిమెంట్ మాటలు మాట్లాడటం జరుగుతుంది. అప్పటివరకు టికెట్లు కొనుగోలు చేయకూడదు ఇప్పటివరకు చాలా నష్టపోయాం అనుకునే వ్యక్తి ఆ మాటకు పడిపోయి కొనుగోలు చేస్తుంటాడు. ఇలా ప్రతి చోట పేదలను రోజువారి కూలీలను, వ్యాపారులను టార్గెట్ చేస్తూ ఏజెంట్లు టికెట్లను అంటగట్టి పెద్ద ఎత్తున అక్రమ సంపాదన మూట కట్టుకుంటున్నారు. పైగా వీరిని




ఎవరైనా పోలీసులు కానీ సంబంధిత అధికారులు కానీ పట్టుకొని కేసులు నమోదు చేస్తారుగా అంటే అలాంటిదేమీ లేదు మా చేత అమ్మించే వారి అందర్నీ మేనేజ్ చేస్తున్నారంటూ బహిరంగంగా చెబుతుంటారు. ఇప్పటికైనా అక్రమ నిషేదిత లాటరీ టికెట్లను విచ్చలవిడిగా అమాయక రోజువారి కూలీలను వ్యాపారులను ఈ ఊబిలోకి దింపుతున్న ముఖ్య ఏజెంట్లను వారి కింద పని చేస్తున్న అమ్మకం దారులను పట్టుకొని చట్టపరంగా శిక్షించాలని పలువురు కోరుతున్నారు.

# రూ.4కోట్ల20లక్షలతో సబ్‌స్టేషన్ నిర్మాణం

పెనమలూరు ఫిబ్రవరి22,ప్రభాతవార్త : ప్రజలకు విద్యుత్ వినియోగంలో హెచ్చుతగ్గులు నివారించేందుకు ముందస్తుచర్యల్లో భాగంగా 4కోట్ల20లక్షల రూపాయలతో 33.11కెవి సబ్‌స్టేషన్ నిర్మాణాలు చేస్తున్నామని పెనమలూరు ఎమ్మెల్యే బోడేప్రసాద్ తెలిపారు. పెదపులిపాక గ్రామంలో ఆదివారం ఆయన నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి భూమిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలంలో ప్రజలకు ప్రజలకు విద్యుత్ వినియోగంలో హెచ్చుతగ్గులు నివారించేందుకు సబ్‌స్టేషన్లను అధికలోడు అందించేలా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో కోట్లరూపాయల నిధులు మంజూరు చేసారని తెలిపారు. బిల్లులు తక్కువగా వచ్చేలా, ఉచిత వినియోగం చేసుకొనేలా ప్రభుత్వం సోలార్ ఎనర్జీ, విండ్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీలను ప్రతిపాదించిందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమినాయకులు వెలగపూడి శంకరబబాబు, అనుమోలుప్రభాకరరావు, కోయా ఆనందప్రసాద్, ముసునూరు శ్రీధర్, ఎలక్ట్రికల్ అధికారులు హనుమయ్య రవికిషోర్ హరిబాబు ఏడి నవీన్‌లు పాల్గొన్నారు.



# పల్నాడు గడ్డపై అభివృద్ధి ప్రదాత డాక్టర్ 'కోడెల'

## పెద్దరెడ్డిపాలెంలో విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే డాక్టర్ 'చదలవాడ'

**నరసరావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** పల్నాడు గడ్డపై అభివృద్ధి ప్రదాతగా, పేదల పెన్నిధిగా చెరగని ముద్ర వేసిన మాజీ స్పీకర్, దివంగత నేత స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు సేవలు చిరస్మరణీయమని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కొనియాడారు.





పెద్ద రెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు విగ్రహాన్ని ఆయన ఆది వారం విశిష్ట అతిథిగా ఆవిష్క రించారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జాన్ సైదా , పార్టీ యువ నాయకులు డాక్టర్ కోడెల శివరాం ఈ సందర్భంగా జరిగిన సభలో పాల్గొని మాట్లాడారు. డాక్టర్ కోడెల చేసిన అభివృద్ధిని, సంక్షేమాన్ని, ప్రజాసేవలను వివరించారు. పల్నాడు జిల్లాతో పాటు రాష్ట్ర అభివృద్ధిలోనూ వారి పాత్రను, తెలుగుదేశం పార్టీ విజయాలలో వారి సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం సభలో ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ.. "పల్నాడు పులి"గా పేరుగాంచిన కోడెల ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని గుర్తుచేశారు. ఒక వైద్యుడిగా వృత్తి పట్ల నిబద్ధత, రాజకీయ నాయకుడిగా ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న తపన నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. నరసరావుపేట నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడంలో కోడెల గారి పాత్ర మరువలేనిదని, ఆయన చూపిన బాటలోనే తాము కూడా పయనిస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. గ్రామంలో కోడెల విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన స్మృతిని చాటుకున్న పెద్ద రెడ్డిపాలెం గ్రామస్తులను, అభిమానులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, కోడెల అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించారు.

## స్వాతంత్రోద్యమ స్ఫూర్తిప్రదాత మౌలానా అబుల్ కలాం : డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద దివంగత నేత మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు పల్నాడు జిల్లా వైయస్సార్సీపి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆదివారం నివాళులర్పించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 69వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా స్థానిక గుంటూరు రోడ్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళుల ర్పించారు.డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.... భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి గా



సేవలందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ కృషి చేశారన్నారు.తన రచనల ద్వారా యువతలో స్వాతంత్ర ఉద్యమ చైతన్య స్ఫూర్తిని కలిగించారని పేర్కొన్నారు.ఆయన మహాత్మా గాంధీ మరియు జవహర్లాల్ నెహ్రూ తో కలిసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని తన పుస్తకాలు, రచనల ద్వారాయువతను చైతన్యపరిచార్నీ తెలిపారు.స్వాతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. బోయిన సుబ్బారావుకు నివాళులర్పించిన డా.గోపిరెడ్డి.. పట్టణంలోని ఫంక్షన్ హాల్ నందు భీష్మ బోయిన సుబ్బారావు ప్రథమ వర్ధంతి లో వైయస్సార్సీపి పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## చెత్తనుంచి సంపద తయారీపై అవగాహన

**కారంపూడి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటి నుంచి సేకరించే చెత్త నుంచి సంపద తయారీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ నిర్వహించి అన్ని గ్రామ పంచాయతీలకు చెత్తను సేకరించే రిక్షాలను, డబ్బాలను మండల పరిషత్ అధ్యక్షులు బొల్లెడి కనకదుర్గ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కె.సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.



## పక్కా ప్రణాళికతో శ్రీవారి ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్న 'భూమన'

### -ఎపి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరామ్ ప్రసాద్ ధ్వజం

**గుంటూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారంలో ఉన్నప్పుడు శ్రీవారిని నిలువు దోపిడి చేసి... ఇప్పుడు అసత్య ప్రసారాలు, యాగాలు పేరుతో ప్రజలను.. భూమన కరుణాకర్ రెడ్డి తప్పు దోవ పట్టిస్తున్నారని ఎపి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరామ్ప్రసాద్ ధ్వజమెత్తారు. . వరుస ప్రెస్ మీట్ ల పేరుతో పథకం ప్రకారం శ్రీవారి ప్రతిష్టను భూమన దెబ్బతీయాలని చూస్తున్నారని, తిరుమల ప్రసాదంలో వాడే నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ నివేదిక రాగానే వైసీపీ నాయకులు కొత్త నాటకాలకు తెరలేపారన్నారు. హెరిటేజ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ.. అంశాన్ని పక్కదారి పట్టించాలని చూస్తున్నారన్నారు. ఇందపూర్ డెయిరీకి హెరిటేజ్ కొలుగోలుదారే గానీ సరఫరాదారు కాదన్నారు. గతంలో తిరుమల మాడ వీధుల్లో జగన్మోహన్ రెడ్డి చెప్పులు వేసుకొని తిరిగారని,. నేడు శాసన మండలిలో వైసీపీ సభ్యులు చెప్పులు వేసుకొని శ్రీవారి ఫోటోలు ప్రదర్శించారన్నారు. హిందూ భక్తుల మనోభావాలను కాపాడడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సిట్ నివేదిక ఆధారంగా నాడు కల్తీ నెయ్యి అంశంలో జరిగిన అవినీతిని మరింత బయట పెట్టేందుకు ప్రభుత్వం ఏక సభ్య కమీషన్ వేసిందని, తిరుమలలో జరిగిన ప్రతి అవినీతిని కూటమి ప్రభుత్వం వెలికి తీస్తుందన్నారు.

## చంద్రబాబుతో డైనమాటిక్ టెక్నాలజీస్ ప్రతినిధుల భేటీ

**గుంటూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆదివారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో డైనమాటిక్ టెక్నాలజీస్ ప్రతినిధుల భేటీ అయ్యారు. డైనమాటిక్ టెక్నాలజీస్ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎండీ ఉదయంత్ మల్హోత్రా, ప్రిన్సిపల్ సీఎఫ్ఓ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి.చలపతి, అహల్యా మల్హోత్రా జనరల్ మేనేజర్. ఆ సంస్థ యూరప్



వ్యాపార కార్యకలాపాల సీనియర్ ఎగ్జిక్యూటివ్ క్రిస్టినా లిడేగార్డ్ సీఎంతో జరిగిన సమావేశంలో ఉన్నారు. ఏవియేషన్ రంగంలో, డిఫెన్స్ మాన్యు ఫ్యాక్చరింగ్‌లో తమ సంస్థ కార్యకలాపాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. డిఫెన్స్ రంగంలో తమ సంస్థ అనుభవాన్ని వివరించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు ఎపి ప్రభుత్వ విధానాలు, డిఫెన్స్, ఏరో స్పేస్ రంగంలో ఉన్న అవకాశాలను వివరించారు. ఈ సమావేశంలో పరిశ్రమలు శాఖ కార్యదర్శి యువరాజ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## వైసీపీ నేతలకు దేవుడంటే భయం భక్తి లేకుండా పోయింది..

### -షేక్ జానీ సైదా, 'కూటమి' నాయకులు

**నరసరావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** వైసీపీ నేతలు శాసన మండలిలో చెప్పులు వేసుకొని దేవుడు పటాలను పట్టుకోవడం దుర్మార్గమని టిడిపి జిల్లా అధ్యక్షులు షేక్ జాన్ సైదా అన్నారు. రాజకీయ అవసరలా కోసం దేవుణ్ణి అడ్డం పెట్టుకొని నీచమైనస్థితికి దిగజారారని విమర్శించారు. ఆదివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయల శ్రీనివాసరావు తదితరులతో కలిసి మాట్లాడారు.దేవుడు ప్రసాదములో జంతువు కొవ్వు, రసాయన



పదార్థంను కలపటమే కాకుండా వైసీపీ నాయకులు వితండ వాదన చేస్తున్నారని అన్నారు.హిందూ మతం మీద మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి భక్తే లేదన్నారు.దేవుడుతో ఆడుకున్నారు కాబట్టే వైసిపి 11 సీట్లు తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. రూ.2 కోట్ల విలువైన తలనీలాలను మొదట మయన్మార్, అక్కడి నుంచి థాయ్ ల్యాండ్ మీదుగా చైనాకు అక్రమంగా తరలిస్తుండగా అస్సాం రైఫిల్స్ పట్టుకోవడమే దీనికి ఉదాహరణ అని పేర్కొన్నారు.వైసీపీ హయంలో 300కు పైగా దేవాలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం ఘటనలు జరిగాయన్నా రు.ముఖ్యమంత్రిగా ఒక్కరోజు కూడా వెళ్లి జగన్మోహన్ రెడ్డి పరిశీలించలేదు.బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షుడు శశికుమార్ మాట్లాడుతూ జీవితంలో వైసీపీ పాపాలను వారు కడుక్కోలేరని మండిపడ్డారు. ఈ కార్యక్రమములో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, జనసేన వీర మహిళ మిరియాల సుబ్బమ్మ, నరసరావుపేట మండల జనసేన పార్టీ అధ్యక్షులు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకటనలకే పరిమితమైన 'కూటమి' ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి విమర్శ

**నరసరావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వినుకొండ పర్యటన కేవలం మాటలకు,ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం "గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట పట్టణం లోని 34వ వార్డు బీసీ కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసు కున్న ఆయన ప్రభుత్వ వైఫల్యాలపై మండిపడ్డారు.బిసి కాలనీలో పారిశుధ్యం పూర్తిగా పడకేసిందని మురుగు కాల్వలలో మురుగు పేరుకు పోయి కాల్వలో ప్రవహిం చాల్సిన మురుగు నీరు



రోడ్డుపై ప్రవహిస్తుందన్నారు. కాలనీ వాసులు 600 మందికి పైగా నివాసితులు మున్సిపాలిటీకి పన్నులు కడుతున్నప్పటికీ, వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు నిరక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు.వైసిపి హయాంలో అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## 'మీ-సేవా'ల మనుగడను కాపాడాలి: అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాము

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మీ సేవల మనుగడను కాపాడాలని మీసేవ ఆపరేటర్ల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పోరుమామిళ్ల రాము విజ్ఞప్తి చేశారు.నరసరావుపేట పట్టణంలో ఆదివారం గీతామందిరంలో జరిగిన ఏపి మీసేవ నిర్వహకుల వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో రాము మాట్లాడుతూ 25 ఏళ్లుగా మీసేవల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందిస్తూ చాలీచాలని ఆదాయంతో బ్రతుకుతున్న ఆపరేటర్ల మనుగడ



ప్రశ్నార్థకమైం దన్నారు.వైసిపి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని అన్నారు.నాడు యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ కు తమ సమస్యలు వివరించగా అధికారం లోకి రాగానే మీ సేవలకు పూర్వ వైభవం తీసుకొస్తామని ఆపరేటర్ల సమస్యలు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీ అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం అసోసియేషన్ పల్నాడు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పల్నాడు జిల్లా నూతన అధ్యక్షులుగా గట్టుపల్లి మహేష్, ఉపాధ్యక్షులుగా కొత్త శేషగిరిరావు గౌరవ అధ్యక్షులుగా కొమ్ము ప్రకాష్, దాసరి రాజశేఖర్, వేల్పూరు గణపతిజ్ ప్రధాన కార్యదర్శిగా జలసూత్రం హరిబాబు, కార్యదర్శిగా రాయుడు సతీష్ ,నూలి శ్రీను, కాట్ల రామాంజనేయులు, మహిళా కార్యదర్శి గాదె శాంత కుమారి ఎన్నికయ్యారు.

## ఎంఇఒ కార్యాలయంలో 'స్వచ్ఛభారత్'



**మాచర్ల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వ ర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాల యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర ధ్యేయంగా గ్రీన్ మాచర్ల సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఎంఈఓ కార్యాలయ పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు అంగన్‌వాడీ టీచర్ రుక్మిణి, నాగశంకర్‌రెడ్డి, సుందరమ్మ, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో విశ్రాంతి గదులకు మరమ్మతులు

**మాచర్ల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో విశ్రాంతి గదుల మరమ్మతులకు మున్సిపల్ ఛైర్మన్ మదార్‌సాహెబ్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.33 లక్షలతో వసతిగదుల మరమ్మతులకు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, ఆసుపత్రి మెంబర్, యూనిట్ ఇన్‌ఛార్జి మాచర్ల వాసు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రతిగ్రామం పరిశుభ్రంగా ఉండేందుకే స్వచ్ఛరథం'

**కారంపూడి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** ప్రతి గ్రామంలో పొడి చెత్తను సేకరించి వాటిని వివిధ సంపద కేంద్రాలకు తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే స్వచ్ఛరథం. సీఎం చంద్రబాబు వినుకొండలో లాంఛనంగా ప్రారంభించినట్లు ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలంలో 15 గ్రామాలకు ఒక స్వచ్ఛరథం వాహనాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. పొడిచెత్త వల్ల గ్రామాల్లో వివిధ వ్యర్థ వస్తువులు కొనుగలు చేసి వాటికి సరపరా నిత్యావసర వస్తువులు అందించనున్నట్లు తెలిపారు. దీంతో ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉంటుందని తెలిపారు. మండలంలోని చిన్నగార్లపాడు గ్రామంలో డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గ్రభునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు నేతలు పాల్గొన్నారు.



## నల్లగార్లపాడులో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం


**రొంపిచర్ల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నల్లగార్లపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ (దిదీశివీ) కాంత కుమారి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యం, గర్భిణీలు మరియు బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రభుత్వం విద్య మరియు వైద్య రంగాలకు ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగానే ఈ నూతన భవనాలను నిర్మించడం జరిగిందని, వీటిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అనంతరం



సిడిపిఓ కాంత కుమారి గారు మాట్లాడుతూ.. కేంద్రానికి వచ్చే చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అంగన్‌వాడీ కార్య కర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత

**నరసరావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యుడిలా భావించి ఆదుకుంటామని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు గారు పేర్కొన్నారు. పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, మాచవరం గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త పొడిచెర్ల (వడిచెర్ల) రామాంజనేయ రెడ్డి గారు ఇటీవల అకాల మరణం చెందారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు. ఈ క్రమంలో, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం ద్వారా మంజూరైన రూ. 5,00,000 (ఐదు లక్షల రూపాయల) ప్రమాద బీమా చెక్కును రామాంజనేయ రెడ్డి భార్య సుమలతకు ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



### 'భారతరత్న' మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఎమ్మెల్యే ఘననివాళి

భారత తొలి విద్యాశాఖ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 69వ వర్ధంతి వేడుకలను నరసరావుపేట పట్టణంలోని చిత్రాలయ సెంటర్ వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, ఆజాద్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎన్నో ప్రతిష్టాత్మక సంస్థలన్నీ ఆజాద్ దూరదృష్టి ఫలితమేనని కొనియాడారు. దేశంలో లలిత కళా అకాడమీ, సంగీత నాటక అకాడమీ వంటి సంస్థలను స్థాపించి, భారతీయ కళలు మరియు సంస్కృతిని కాపాడటంలో ఆయన కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే గారు వివరించారు. ప్రతి పౌరుడు ఆజాద్ గారి ఆశయాలను స్మరిస్తూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆజాద్ గారికి అంజలి ఘటించారు.

## ఎపీజేఏసీ పల్నాడు జిల్లా చైర్మన్‌గా మర్లపాటి రామకృష్ణ ఏకగ్రీవం

**నరసరావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ఏపీ ఎన్జీజిఓ అధ్యక్షులు మరియు జేఏసీ చైర్మన్ ఏ.విద్యాసాగర్ ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ, ఉపాధ్యాయ,ఉద్యోగ, పెన్షనర్ల, కార్మికుల సంఘాల సంయుక్త కార్యచరణ సమితి సమావేశం స్థానిక ఎన్జీ జిఓ హోమ్, ప్రకాష్ నగర్ లో జరిగింది. ఈ సమావేశంలో పలు ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు,పెన్షనర్లు కార్మికుల సమస్యల గురించి మాట్లాడటం జరిగింది. పిఆర్సి ఏర్పాటు, ఫిట్మెంట్ 30 పెన్షనర్ల అడిషనల్ క్వాంటం పెంచటం, సిపిఎస్ ఉద్యోగుల సమస్యలను చర్చించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందుల సమస్యలను పరిష్కారం కొరకు రాష్ట్ర జేఏసీ ఏ కార్యచరణ అయితే ప్రకటిస్తుందో ఆ కార్యాచరణ ప్రకారం ఉద్యమించాలని సమావేశం అభిప్రాయపడింది.ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ గా ఎం.రామకృష్ణ, కో చైర్మన్ల గా ఎస్ మురారి, కె ఎస్ కె షరీఫ్, బి సంపత్ బాబు, ఏ ఏమండీ వైస్ చైర్మన్ల గా ఎస్ సుబ్బారావు, ఉబేద్ బేగ్, పి ఐ జె మరియరాజు, ఎం రామయ్య, సెక్రటరీ జనరల్ గా ఎం మోహన్ రావు, జాయింట్ సెక్రటరీగా కె ప్రతాప్ కుమార్, సిసి ఆదెయ్య, ఎస్ కొండయ్య, ఏ ఆంజనేయులు, ఎస్.కె కమల్ భాష, కే బ్రహ్మయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం ఆనంద్ నాథ్,ట్రెజరర్ గా కె నాగేశ్వరావు ఎన్నికయ్యారు. సమావేశమునకు రాష్ట్ర ఎన్జిజివోస్ ఉపాధ్యక్షులు శ్రీ ఎస్ రాజశేఖర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ఉద్యోగులకు, పెన్షనర్లకు మరియు ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు తదితర అంశములు భవిష్యత్తులో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు చేయవలసిన కార్యక్రమాల గురించి చర్చించడం జరిగింది.



## 'రేనాటి సూర్యుడు...ఉయ్యాలవాడ నరసింహారెడ్డి'

**నరసరావుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** తొలి స్వాతంత్ర సమరయోధుడు బ్రిటిష్ వారిపై అలుపెరగని పోరాటం చేసిన యుద్ధ వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179 వ అమరవీర వర్ధంతిని నరసరావుపేటలో ప్రకాష్ నగర్ లో పల్లాడు జిల్లా రెడ్డి బిజినెస్ గ్రూప్ (ఆర్ బి జి) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా తుమ్మూరు శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు. బ్రిటిష్ వారిపై దాదాపు 180 సంవత్సరాలకు పూర్వం తిరగబడిన తెలుగు బిడ్డ నరసింహారెడ్డి అని వారి త్యాగాన్ని వివరించారు. ప్రకాష్ నగర్ కౌన్సిలర్ మాగులూరి రమణారెడ్డి మాట్లాడుతూ నేటి తరానికి స్వాతంత్ర సమరయోధులు యొక్క త్యాగాలను వివరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్వర్ణ చినరామిరెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి వంశానికి సంబంధించిన కొన్ని విషయాలు, పాలగాళ్లకు బ్రిటిష్ వారికి మధ్య జరిగిన ఘర్షణలు, క్రీస్తు శకం 1800వ సంవత్సరంలో రాయలసీమను బ్రిటిష్ వారు నైజాం నవాబు నుండి ఆక్రమించి పాల గార్ల యొక్క హక్కులను ధరించి వారి భూములను ఆక్రమించుట చివరకు వారిని కేవలం పింఛన్ దారులుగా మార్చడం, ఎదురు తిరిగిన వారిని అణచివేయడం వంటి వాటిపై వివరించారు. తొమ్మిది వేల సైన్యంతో నరసింహారెడ్డి కడప కర్నూలు గిద్దలూరు నల్లమల్ల అడవుల్లో గిరిల పోరాటాన్ని చేసి ఎనిమిది నెలల పాటు బ్రిటిష్ వారికి కంటి పై కొడుకు లేకుండా చేశారని అన్నారు. చివరకు విద్రోహ చర్య వలన కొత్తకోట జగన్నాథ స్వామి దేవాలయంలో ఉన్న నరసింహారెడ్డిని కాక్రెన్ దొర చుట్టుముట్టి 1846 అక్టోబర్ నెలలో కాల్పులు జరిపి బంధించారని , అనంతరం ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రభుత్వ యొక్క విచారణలో హత్య అరాచకాలు దోపిడీ ప్రభుత్వంపై తిరుగుబాటు వంటి పలు అభియోగాలను మోపి ఉరిశిక్ష విధించి తర్వాత కోవెలకుంట్ల సమీపంలోని జుర్రెడు వద్ద 1847 ఫిబ్రవరి 22 వ తేదీ ఉదయం 7.00 గం లకు ఉరితీసి, కోవెల కుంటల నరసింహారెడ్డిని ఉరితీసి కోట టేకు మానుకు వేలాడు తీశారు. 30 సంవత్సరాల పాటు నరసింహారెడ్డి తల వేలాడుతూనే ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో గంగుల కృష్ణారెడ్డి కంజుల రమణారెడ్డి తీయగూరలు పాల్గొన్నారు వీరారెడ్డి జీవీఎస్ రెడ్డి ఎర్రం రెడ్డి నాగేశ్వర్ రెడ్డి భవనం శ్రీనివాసరెడ్డి అన్నం నారపరెడ్డి, రామిరెడ్డితదితరులు పాల్గొన్నారు.



## 'బిజెపి సామ్రాజ్యవాద విధానాలను ఐక్యతతో తిప్పికొట్టాలి'

**రొంపిచర్ల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** సామ్రాజ్యవాదానికి కొమ్ము కాస్తున్న బిజెపి విధానాలను ప్రపంచ విప్లవాలకు మార్గదర్శి మార్క్స్, ఎంగెల్స్ కమ్యూనిస్ట్ ప్రణాళిక ద్వారా తిప్పి కొట్టాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. ఆంజనేయులు నాయక్ పిలుపునిచ్చారు. స్థానిక కోటప్పకొండ రోడ్డు లోని సిపిఎం కార్యాలయంలో ఆదివారం రెడ్ బుక్ డే నిర్వహించారు. సిపిఎం నరసరావుపేట మండల కన్వీనర్ డి.శివ కుమారి అధ్యక్షత వహించిన సభలో ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ పెట్టుబడిదారి దోపిడి కబంధ హస్తాలలో చిక్కుకున్న కార్మిక లోకానికి దిశా నిర్దేశం చూపిన కారల్ మార్క్స్ 178 ఏళ్ల క్రితం రాసిన కమ్యూనిస్టు ప్రణాళిక ప్రతి ఒక్కరూ చదవాలని అన్నారు.ప్రపంచ దేశాలపై ఆధిపత్యం కోసం సుంకాలను విధిస్తూ లొంగని దేశాలపై దాడులు చేసి దేశఅధ్యక్షులలను బంధీలను చేస్తుందన్నారు. అంతర్జాతీయ న్యాయ వ్యవస్థను,ఐక్యరాజ్య సమితిని సైతం లెక్క చేయకుండా అమెరికా సామ్రాజ్యవాద వైఖరి ప్రదర్శిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని రాజకీయ పార్టీలకు సోషలిజమే ప్రత్యామ్నాయమన్నారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి.పెద్దిరాజు, నాయకులు షేక్.సిలార్ మసూద్, సయ్యద్ రబ్బాని, కొమ్ముల నాగేశ్వరరావు, మేడంఆంజనేయులు,దరువూరి సుబ్బారావు, కోండ్రు ఆంజనేయులు, సుభాష్ చంద్రబోస్, బి సలీం, షేక్ కరీం, నబీ బాజీ,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 'ఛలో విజయవాడ' ను విజయవంతం చేయండి

**రొంపిచర్ల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఎన్నికల మేనిఫెస్టో హామీల కొరకు ఎస్ టి యు చేపట్టిన దశలవారి పోరాటంలో భాగంగా చివరి దశ చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని ఎస్టియు నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎస్టీయు భవన్ నందు జరిగిన ముఖ్యుల సమావేశంలో ఏఐఎస్టిఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి సిహెచ్ జోసఫ్ సుధీర్ బాబు మాట్లాడారు. పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలన్నారు. అప్పటివరకు 30 ఐ ఆర్ ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న 34 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్లో ఉన్న నాలుగు డిఎలను తక్షణమే విడుదల చేయాలని, పంచాయతీరాజ్ శాఖలో ఉన్న కారుణ్య నియామకాలను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేసి కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులు ఎల్వి రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కే కోటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎస్ ను ప్రభుత్వం రద్దుచేసి ఓ పి ఎస్ ను తక్షణం అమలు పరచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యు చంద్రజిత్, నాయకులు ఎం వెంకట కోటయ్య, సిహెచ్.అనిల్, ఎస్ ఎమ్ సుభాని, పి.సుశీల, ఏ ఏమండీ,ఎస్ కె మహబూబ్ సుభాని, కె.ఏసయ్య, పి.శ్రీనివాసరావు, పివి భీష్మారావ్, బి పూర్ణచంద్రరావు, వి నాగరాజారావు, బి రవి కుమార్, టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



